భారత సుప్రీం కోర్టు
క్రిమినలు అప్పీలు అధికారపరిధి

క్రిమినల్ అప్పీలు నంబరు 1723/2024
(SLP(Crl.) నెం. 14859/2023 నుండి ఏర్పడినది)

వడ్డి లక్ష్మి ... అప్పీలుదారు(లు)

వర్సెస్

తెలంగాణ రాష్ట్రం మరియు ఇతరులు ... ప్రతివాది(లు)

ఉత్తర్వు

1. అనుమతి మంజూరు చేయబడినది.

2. 1986 చట్టం ["తెలంగాణ అక్రమ వ్యాపారుల, దోపిడీ దొంగల, మాదకద్రవ్యాల నేరస్థుల, గూండాల, అనైతిక ట్రాఫిక్ నేరస్థుల, భూ దోపిడీ దొంగల, నకిలీ విత్తన నేరస్థుల, క్రిమిసంహారక నేరస్థుల, ఎరువుల నేరస్థుల, ఆహార కల్తీ నేరస్థుల, నకిలీ దస్తావేజు నేరస్థుల, షెడ్యూల్డ్ ఉత్పత్తుల నేరస్థుల, అటవీ నేరస్థుల, గేమింగ్ నేరస్థుల, లైంగిక నేరస్థుల, పేలుడు పదార్థాల నేరస్థుల, ఆయుధ నేరస్థుల, సైబర్ క్రైమ్ నేరస్థుల మరియు వైట్ కాలర్ లేదా ఆర్థిక నేరస్థుల ప్రమాదకరమైన కార్యకలాపాల నివారణ చట్టం, 1986" (చట్టం నెం. 1/1986)"] కింద నిర్బంధ ఉత్తర్వు జారీ చేయబడిన నేపథ్యం ఏమిటంటే, తేదీ 27.04.2023 నాడు దోపిడీకి సంభందించి IPC లోని సెక్షన్ 384 కింద ఫిర్యాదు ఉంది. ఆ తర్వాత 01.05.2023 తేదీన IPC లోని సెక్షన్ 394, 376D మరియు 34 తో కలిపి చదవబడిన 411 సెక్షన్ల కింద నేరానికి పాల్పడినట్లు ఫిర్యాదు చేయబడినది. నిర్బంధములో ఉన్న వ్యక్తిని ఆ తరువాత 04.05.2023 తేదీన ఖైదు చేశారు. అతను డిఫాల్ట్ బెయిల్ కు అర్హుడని కోర్టు ఆదేశించినందున నిర్బంధంలో ఉన్న వ్యక్తి 17.08.2023 తేదీన విడుదల చేయబడ్డాడని అంగీకరించబడిన వాస్తవం.

3. 1986 చట్టంలోని సెక్షన్ 3 కింద అధికారాలను ఉపయోగించి ప్రతివాది నెం.2, కలెక్టర్ 30.06.2023 తేదీన జారీ చేసిన ఉత్తర్వుల నుంచి ప్రస్తుత అప్పీలు దాఖలైంది. ఆ నిర్బంధ ఉత్తర్వు యొక్క సంబంధిత భాగం ఈ క్రింది విధంగా ఉంది:

"ప్రతిపాదిత ఖైదు చేయబడిన వ్యక్తి పైన పేర్కొన్న కేసులో బెయిల్ పిటిషన్ను దాఖలు చేయడం ద్వారా జైలు నుండి బయటకు రావడానికి నిరంతర ప్రయత్నాలు చేశాడు. అతనికి బెయిలు మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పోలీసులు కౌంటరును దాఖలు చేశారు మరియు అదే పరిశీలన కోసం పెండింగులో ఉంది. తగిన నిర్బంధ ఉత్తర్వు ద్వారా అతన్ని నిరోధించకపోతే, ప్రతిపాదిత  ఖైదు చేయబడిన వ్యక్తిని నిర్ణీత సమయంలో బెయిలుపై విడుదల చేసే అవకాశం ఉందని, అతను బెయిల్పై విడుదలైన తర్వాత, ప్రతిపాదిత నిర్బంధంలో ఉన్న వ్యక్తి మళ్లీ మహిళలపై ఇలాంటి ఘోరమైన నేరాలకు పాల్పడే అవకాశం ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను, ఇది ప్రజా భద్రతకు హానికరం మరియు మహిళల మనస్సులలో భయాన్ని సృష్టిస్తుంది.

అందువల్ల ఇప్పుడు, "తెలంగాణ అక్రమ వ్యాపారుల, దోపిడీ దొంగల, మాదకద్రవ్యాల నేరస్థుల, గూండాల, అనైతిక ట్రాఫిక్ నేరస్థుల, భూ దోపిడీ దొంగల, నకిలీ విత్తన నేరస్థుల, క్రిమిసంహారక నేరస్థుల, ఎరువుల నేరస్థుల, ఆహార కల్తీ నేరస్థుల, నకిలీ ప్రకటన నేరస్థుల, షెడ్యూల్డ్ ఉత్పత్తుల నేరస్థుల, అటవీ నేరస్థుల, గేమింగ్ నేరస్థుల, లైంగిక నేరస్థుల, పేలుడు పదార్థాల నేరస్థుల, ఆయుధ నేరస్థుల, సైబర్ క్రైమ్ నేరస్థుల మరియు వైట్ కాలర్ లేదా ఆర్థిక నేరస్థుల ప్రమాదకరమైన కార్యకలాపాల నివారణ చట్టం, 1986 (G.O. Rt.No.792 తో కలిపి చదవబడిన చట్టం నెం. 1/1986), సాధారణ శాఖీయ (ప్రత్యేక శాంతి భద్రత) విభాగం, తేదీ: 29.05.2023, ఈ చట్టములోని సెక్షన్ 3 లోని సబ్ సెక్షన్ (2) కింద నాకు ప్రసాదించిన అధికారాలను ఉపయోగించి, నేను దాని ద్వారా బండినారాయణ S/o సాంబయ్య, వయస్సు 43 సంవత్సరాలు, కులం: కమ్మ, వృత్తి: మేసను పని, R/o కోప్రావూర్ గ్రామం, పెదకణి మండల్, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఒక 'లైంగిక నేరస్థుడు' అని అతనిపై ఈ ఉత్తర్వు జారీ చేసిన తేదీ నుండి అదుపులోకి తీసుకొని, హైదరాబాద్ చంచల్గూడలోని కేంద్ర కారాగారంలో ఉంచాలని ఆదేశిస్తున్నాను."

4. డిటెన్షన్ ఆర్డర్ యొక్క కారణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

"పై కేసులో జైలు నుంచి బయటకు వచ్చి బెయిల్ పిటిషన్ దాఖలు చేయడానికి మీరు నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారు. మీ సహచరుడు మీ క్రియాశీలక సహాయంతో ఒక ప్రభుత్వ ఉద్యోగిపై చేసిన లైంగిక దాడి మరియు ఆమె విలువైన వస్తువులు అంటే బంగారు ఆభరణాలు మరియు మొబైల్ ఫోన్ ను కత్తిచూపి దోచుకోవడం మరియు తగిన నిర్బంధ

ఉత్తర్వు ద్వారా మీరు అలా చేయకుండా నిరోధించకపోతే, మీరు బెయిల్ పై విడుదలైతే, మీరు మళ్లీ అలాంటి నేరాలకు పాల్పడే అవకాశం ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను, అది ప్రజాభద్రతకు విఘాతం కలిగిస్తుంది మరియు మహిళల మనస్సులో భయాన్ని మరియు అభద్రతా భావాన్ని సృష్టిస్తుంది.

తెలంగాణ అక్రమ వ్యాపారుల, దోపిడీ దొంగల, మాదకద్రవ్యాల నేరస్థుల, గూండాల, అనైతిక ట్రాఫిక్ నేరస్థుల, భూ దోపిడీ దొంగల, నకిలీ విత్తన నేరస్థుల, క్రిమిసంహారక నేరస్థుల, ఎరువుల నేరస్థుల, ఆహార కల్తీ నేరస్థుల, నకిలీ దస్తావేజు నేరస్థుల, షెడ్యూల్డ్ ఉత్పత్తుల నేరస్థుల, అటవీ నేరస్థుల, గేమింగ్ నేరస్థుల, లైంగిక నేరస్థుల, పేలుడు పదార్థాల నేరస్థుల, ఆయుధ నేరస్థుల, సైబర్ క్రైమ్ నేరస్థుల మరియు వైట్ కాలర్ లేదా ఆర్థిక నేరస్థుల ప్రమాదకరమైన కార్యకలాపాల నివారణ చట్టం, 1986" (చట్టం నెం. 1/1986) ప్రకారం "లైంగిక నేరస్థుడు" అనగా 'లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం, 2012 లేదా భారతీయ శిక్షాస్మృతి, 1860 లోని సెక్షన్లు 354,354-A, 354-B, 354-C, 354-D, 376,376-A, 376-B, 376-D, 377 లేదా 509 కింద శిక్షార్హమైన నేరాలకు పాల్పడిన లేదా ఉల్లంఘించిన నేరాలకు పాల్పడిన వ్యక్తి.

అందువల్ల, ఒక ప్రభుత్వ ఉద్యోగిని కత్తితో చంపుతానని బెదిరించడం ద్వారా లైంగిక దాడికి పాల్పడటం ద్వారా మీరు "లైంగిక నేరస్థుడి" చర్యలకు పాల్పడ్డారు మరియు అత్యాచారం చేసిన వ్యక్తి బాధితురాలి గోప్యత మరియు వ్యక్తిగత సమగ్రతను ఉల్లంఘించడమే కాకుండా, ఈ ప్రక్రియలో అనివార్యంగా తీవ్రమైన మానసిక మరియు శారీరక హాని కలిగిస్తాడు. అత్యాచారం అనేది కేవలం శారీరక దాడి మాత్రమే కాదు – ఇది తరచుగా బాధితురాలి మొత్తం వ్యక్తిత్వాన్ని నాశనం చేస్తుంది. ఒక హంతకుడు తన బాధితుని భౌతిక శరీరాన్ని నాశనం చేస్తాడు, ఒక అత్యాచారం చేసిన వ్యక్తి నిస్సహాయ మహిళ యొక్క సర్వస్వాన్ని కించపరుస్తాడు మరియు ఇటువంటి చర్యలు మహిళా ప్రజలలో, ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు సాధారణ ప్రజలలో పెద్ద ఎత్తున భయం, భయాందోళనలు మరియు అభద్రతా భావాన్ని సృష్టిస్తాయని మరియు ప్రజా భద్రతకి విఘాతం కలిగించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని నేను నమ్ముతున్నాను.

ప్రజా శాంతిభద్రతల నిర్వహణకు భంగం కలిగించే ఏ విధంగానైనా మీరు వ్యవహరించకుండా నిరోధించడం అత్యవసరం, అందువల్ల "తెలంగాణ అక్రమ వ్యాపారుల,

దోపిడీ దొంగల, మాదకద్రవ్యాల నేరస్థుల, గూండాల, అనైతిక ట్రాఫిక్ నేరస్థుల, భూ దోపిడీ దొంగల, నకిలీ విత్తన నేరస్థుల, క్రిమిసంహారక నేరస్థుల, ఎరువుల నేరస్థుల, ఆహార కల్తీ నేరస్థుల, నకిలీ దస్తావేజు నేరస్థుల, షెడ్యూల్డ్ ఉత్పత్తుల నేరస్థుల, అటవీ నేరస్థుల, గేమింగ్ నేరస్థుల, లైంగిక నేరస్థుల, పేలుడు పదార్థాల నేరస్థుల, ఆయుధ నేరస్థుల, సైబర్ క్రైమ్ నేరస్థుల మరియు వైట్ కాలర్ లేదా ఆర్థిక నేరస్థుల ప్రమాదకరమైన కార్యకలాపాల నివారణ చట్టం, 1986" (చట్టం నెం. 1/1986)" కింద నిబంధనలను అమలు చేయడం ద్వారా మిమ్మల్ని నిర్బంధించకపోతే, ఆ ప్రాంతంలో ప్రజా శాంతిభద్రతల నిర్వహణకు భంగం కలిగించే ఇటువంటి తదుపరి కార్యకలాపాలకు పాల్పడకుండా నిరోధించడంలో సాధారణ చట్టాన్ని ఆశ్రయించడం సమర్థవంతమైన ప్రతిబంధకంగా ఉండదని నేను భావిస్తున్నాను."

5. నిర్బంధ ఉత్తర్వులను 09.08.2023 తేదీన ప్రభుత్వం ధృవీకరించింది, అది ఈ క్రింది విధంగా ఉంది:

"4. మొత్తం రికార్డును జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, నిర్బంధంలో ఉన్న బండి నారాయణ S/o సంబల, ఆటోలో ప్రయాణిస్తున్న అతని సహచరుడు మహిళపై లైంగికదాడి మరియు అత్యాచారం చేయుటకు, ఒక మహిళను గట్టిగా పట్టుకుని, ఆమెపై లైంగికదాడి మరియు అత్యాచారం చేయడానికి వీలు కల్పించాడని ప్రభుత్వం గమనించింది. అనంతరం ఇద్దరూ కలిసి బంగారు నగలు, ఫోన్, హ్యాండ్ బ్యాగ్ దోచుకెళ్లారు. పెద్దవూర పోలీస్ స్టేషన్ లో భారత శిక్ష్యా స్మృతి లోని సెక్షన్ 376 (D), 394, 34 తో కలిపి చదవబడిన 411 కింద క్రైమ్ నంబర్: 67/2023 యందు నేరాలలో నిర్బంధానికి ప్రాతిపదికగా నిర్బందించబడిన వ్యక్తిపై నమోదైన ఒక కేసు (01) పై నిర్బంధ అథారిటీ ఆధారపడింది. అందువల్ల, వ్యక్తి యొక్క కార్యకలాపాలు అనేవి 1/1986 చట్టం యొక్క సెక్షన్ 2 (v) కింద నిర్వచించబడిన "లైంగిక నేరస్థుడు" అనే అర్థం కిందకు వస్తాయి. నిర్బంధ కారణంలో పేర్కొన్న సంఘటన, నిర్బంధంలో ఉన్నవారి చర్యలు ప్రజా శాంతిభద్రతల నిర్వహణకు ఎలా భంగం కలిగిస్తాయో స్పష్టంగా ధృవీకరిస్తుంది. నిర్బంధితుల కార్యకలాపాలు మహిళా ప్రజలలో, ముఖ్యంగా ఆ ప్రాంతంలోని మహిళా ఉద్యోగులు మరియు వారి కుటుంబాలలో భయాందోళనలు, ఆకస్మిక భయం మరియు అభద్రతా భావాన్ని కలిగించే అవకాశం ఉందని, మరియు మహిళలు అత్యవసర పరిస్థితుల్లో కూడా ఆటో రిక్షాలు ఎక్కడానికి రెండుసార్లు ఆలోచిస్తారని, తద్వారా సాధారణ ప్రజల జీవితపు వేగానికి భంగం కలిగిస్తుందని నిర్బంధ అధికారి సంతృప్తి చెందడమైనది. ఇటువంటి చర్యలు ప్రజా శాంతిభద్రతల నిర్వహణకు భంగం కలిగిస్తాయని

చెప్పవచ్చు, మరియు నిర్బంధంలో ఉన్న వ్యక్తిపై ప్రాసిక్యూషనును ప్రారంభించడం, నిర్బంధంలో ఉన్న వ్యక్తి ప్రజా శాంతిభద్రతల నిర్వహణకు భంగం కలిగించే ఏ విధంగానూ వ్యవహరించకుండా నిరోధించడంలో ఆశించిన ప్రభావాన్ని చూపదని భావించి, పేర్కొన్న చట్టం కింద నిబంధనలను అమలు చేయడం ద్వారా నిర్బంధ ఉత్తర్వులను జారీ చేసింది. సలహా మండలి కూడా కేసును సమీక్షించి, నిర్బంధిత వ్యక్తిని నిర్బంధంలో ఉంచడానికి తగిన కారణం ఉందని అభిప్రాయపడింది. అందువల్ల చట్టం యొక్క సెక్షన్ 13 కింద అందించిన విధంగా వ్యక్తి గరిష్ట నిర్బంధ కాలానికి అర్హుడు."

6. మనస్తాపానికి గురైన అప్పీలుదారు (నిర్బంధితుని సోదరి) నిర్బంధ ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు, అది ఇక్కడ ఆక్షేపిత ఉత్తర్వు ద్వారా కొట్టివేయబడింది. రిట్ పిటిషన్ ను కొట్టివేస్తూ హైకోర్టు ఈ విధంగా వ్యాఖ్యానించింది:

> "18. చట్టం నెం.1/1986 లోని సెక్షన్ – 3 (2) కింద అధికారాలను ప్రయోగించేటప్పుడు, నిర్బంధ అధికారి మొత్తం విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి మరియు నేరం యొక్క స్వభావం మరియు అది జరిగిన విధానం వల్ల ప్రజా శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని వ్యక్తిగత సంతృప్తికి రావాలి. నిర్బంధంలో ఉన్న వ్యక్తి ఇలాంటి నేరాలకు పాల్పడకుండా నిరోధించడానికి, నిర్బంధించే అధికారి నిర్బంధంలో ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా ముందస్తు నిర్బంధ ఉత్తర్వులను జారీ చేస్తారు. అత్యున్నత న్యాయస్థానం మరియు ఈ న్యాయస్థానం ప్రతి కేసు యొక్క వాస్తవాలను మరియు పరిస్థితులను ఒక్కో కేసు ప్రాతిపదికన పరిగణనలోకి తీసుకోవాలి.
>
> 19. పైన చర్చించినట్లుగా, నిర్బంధంలో ఉన్న వ్యక్తి మరియు అతని సహచరుడు బాధితురాలిపై పగటిపూట అత్యాచారానికి పాల్పడ్డారు, తద్వారా సాధారణ ప్రజల మనస్సులలో, ముఖ్యంగా మహిళల మనస్సులలో భయం మరియు భయాందోళనలను సృష్టించారు. పగటిపూట నిర్బందితుడు చేసిన నేరపురిత చర్య కేవలం 'శాంతిభద్రతల'ను మాత్రమే కాకుండా 'ప్రజాభద్రత'ను దెబ్బతీసిందని మా అభిప్రాయం. ఈ చర్య ఖచ్చితంగా మహిళల్లో భయాన్ని, భయాందోళనలను కలిగించింది. ప్రశ్నార్థకమైన ఈ చర్య మహిళా సమాజం యొక్క జీవన వేగాన్ని కూడా ప్రతికూలంగా ప్రభావితం చేసింది మరియు ప్రజాశాంతికి అసాధారణ భంగం కలిగించింది. ఈ ఏకైక నేరంలో, నిర్బందిత వ్యక్తి కత్తి చూపించి బాధితురాలి బంగారు ఆభరణాలు, ఆపిల్ ఫోన్ మరియు రూ. 4,000/– నికర

నగదును దొంగిలించాడు. దొంగిలించబడిన ఆస్తి విలువ సుమారు రూ.1,80,000-. నిర్బంధిత వ్యక్తి మరియు అతని సహచరులు కూడా ప్రస్తుత నేరానికి పాల్పడటానికి ఉపయోగించిన ఆటో-రిక్షాను దొంగిలించారు మరియు భారత శిక్ష్యాస్మృతి లోని సెక్షన్-379 కింద శిక్షార్హమైన నేరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలోని లాలాపేట పోలీస్ స్టేషన్ వారి క్రైమ్ No.146/2023 లో కేసు నమోదు చేయబడింది.

20. పైన చర్చించినట్లుగా, నిర్బంధంలో ఉన్న వ్యక్తి చేసిన నేరం యొక్క అపాయమును మరియు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, నిర్బంధంలో ఉన్న వ్యక్తి రెండుసార్లు దాఖలు చేసిన బెయిలు దరఖాస్తులను సంబంధిత కోర్టు కొట్టివేసింది. పైన పేర్కొన్న అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న నిర్బంధ అధికారి ఆత్మీయ సంతృప్తికి చేరుకుని నిర్బంధ ఉత్తర్వులను జారీ చేశారు. అందువల్ల, ఏ కోణంలో చూసినా, ప్రతివాది నెం.2 తేదీ 30.06.2023 నాడు జారీ చేసిన నిర్బంధ ఉత్తర్వులయందు మరియు వరుసగా 06.07.2023 మరియు 09.08.2023 తేదీగల G.O.Rt. నెంబరులు 966 మరియు 1126 ద్వారా ఆమోదం మరియు ధృవీకరణ ఉత్తర్వులలో ఎటువంటి తప్పు లేదని మేము భావిస్తున్నాము. అందువల్ల, రిట్ పిటిషన్ విఫలమవుతుంది మరియు అది కొట్టివేయబడుతుంది."

7. ఈ విషయాన్ని మేము క్షుణ్ణంగా పరిశీలించాము. 1986 చట్టంలోని సెక్షన్ 3 ని రద్దు చేయడం సమర్ధనీయం కాదని, సెక్షన్ 376D తో సహా లైంగిక నేరంలో పాల్గొనడం 1986 చట్టంలోని సెక్షన్ 3 ని వర్తింపచేయడానికి సరిపోదని మేము అభిప్రాయపడుతున్నాము. ఈ కారణంగానే 'శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించకుండా నిరోధించాలనే ఉద్దేశ్యంతో' నేరాన్ని సమగ్రంగా ముడిపెట్టాలి. నిర్బంధం యొక్క కారణాలతో పాటు నిర్బంధ అధికారి యొక్క ఉత్తర్వు నుండి లేదా 09.08.2023 తేదీగల నిర్ధారణ ఉత్తర్వు నుండి, నిర్బంధంలో ఉన్న వ్యక్తి ప్రజాభద్రత నిర్వహణకు ప్రతికూలంగా వ్యవహరించకుండా నిరోధించడానికి నేరం ఎలా అనుసంధానించబడిందో అర్థం చేసుకోలేము.

8. 1986 చట్టం యొక్క నిబంధనలను అమలు చేయడానికి ఎటువంటి సమర్థన లేదు అనే వాస్తవం కాకుండా, ఇవి ఒంటరి సందర్భాలు అని కూడా మేము అభిప్రాయపడుతున్నాము. వాస్తవానికి, 01.05.2023 తేదీన అత్యాచార ఆరోపణ 27.04.2023 తేదీనగల దోపిడీ ఆరోపణకు అదనంగా మాత్రమే ఉంది. దోపిడీ, అత్యాచార ఆరోపణలకు ఇవి ఒక్కటే ఉదాహరణలు. నిర్బంధంలో ఉన్న వ్యక్తికి మళ్లీ అదే నేరానికి పాల్పడే అలవాటు ఉందని సూచించడానికి నిర్బంద అధికారి ముందు

ఎటువంటి ఆధారాలు లేవు. ఈ విధమైన ఆధారాలు లేనప్పుడు, 30.06.2023 తేదీగల ఉత్తర్వుకు ఎటువంటి సమర్ధన లేదు. ఈ విషయాన్ని వివరంగా పరిశీలిస్తే, 30.06.2023 తేదీగల నిర్బంధ ఉత్తర్వు, దాని ధృవీకరణ స్థిరమైనవి కావని మేము అభిప్రాయపడుతున్నాము.

9. పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, మేము అప్పీల్ను అనుమతిస్తున్నాము మరియు రిట్ పిటిషన్ (సివిలు) నెం. 25767/2023 లో ఆమోదించిన 17.10.2023 తేదీనాడు హైకోర్టు ఇచ్చిన తీర్పు మరియు ఉత్తర్వులను త్రోసిపుచ్చి, 30.06.2023 తేదీగల నిర్బంధ ఉత్తర్వులను మరియు 09.08.2023 తేదీగల దాని ధృవీకరణను రద్దు చేయడమైనది.

10. ఇతర సందర్భాల్లో అవసరం లేకపోతే తక్షణమే నిర్బందం లో ఉన్న వ్యక్తిని విడుదల చేయాలి

11. పెండింగులో ఉన్న దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి పరిష్కరించబడినాయి.

......... న్యాయమూర్తి, [పామిడిగం శ్రీ నరసింహా]

.........న్యాయమూర్తి, [అరవింద కుమార్]

న్యూ ఢిల్లీ;
మార్చి 20,2024.